పీసీసీ అధ్యక్షుడికి సత్కారం..



మహేశ్ కుమార్‌ను సత్కరిస్తున్న శ్రీనివాస్ గౌడ్

రాజేంద్రనగర్: టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్ కుమార్ గౌడ్‌ను ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సానం శ్రీనివాస్ గౌడ్ కలిసి బొకే, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

పరామర్శ



జర్నలిస్టు రాజు కుటుంబాన్ని పరామర్శిస్తున్న సబితారెడ్డి, కార్తీక్‌రెడ్డి

మణికొండ: గుండె సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ జర్నలిస్టు తల్లి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. నార్సింగి మున్సిపాలిటీ, ఖానాపూర్ గ్రామానికి చెందిన విలేకరి రాజు తల్లి కిష్టమ్మ శనివారం మృతి చెందింది. మణికొండకు వచ్చిన వారు ఈ విషయం తెలియడంతో ఖానాపూర్ గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి ఓదార్చారు. కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు డి.సీతారాం, బండ్లగూడ కార్పొరేషన్ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు



శంషాబాద్: పీసీసీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన మహేష్‌కుమార్ గౌడ్‌ను ఆదివారం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మైలారం సులోచన కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలని ఆయన సూచించినట్లు తెలిపారు.

కాంగ్రెస్ హయాంలోనే బీసీలకు న్యాయం

గోల్కొండ: కాంగ్రెస్ హయాంలోనే బీసీలకు న్యాయం జరిగిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం కార్వాన్ కాంగ్రెస్ నాయకుడు కురాకుల కృష్ణ ఆయనను కలిసి సన్మానించారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో తాము మోసపోయామని తెలంగాణ ప్రజలు గుర్తించారని, అందువల్లే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ గెలుపులో బీసీల పాత్ర ఎంతగానో ఉందని ఆయన పేర్కొన్నారు.

వినాయకా.. వందనం..



హైదర్‌గూడలో..



హైదర్‌గూడ శివనగర్‌కాలనీలో నవయువ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, వార్డులు బస్తీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మండపాలను అందంగా తీర్చిదిద్దారు. అపార్ట్‌మెంట్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, ముఖ్య కూడళ్లు, దేవాలయాల్లో ఏర్పాటు చేసిన వినాయకుల వద్ద ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహిస్తున్నారు.

\- రాజేంద్రనగర్ జోన్ బృందం




రాజేంద్రనగర్‌లో..



నార్సింగిలో..



భవానీ కాలనీ శ్రీ ఉమారామ లింగేశ్వర స్వామి దేవాలయంలో..



వివేకానందకాలనీలో..



పుప్పాలగూడలో..



మణికొండ నవజ్యోతి యూత్ ఆధ్వర్యంలో..



మణికొండ క్వార్టర్స్‌లో..



అలకాపూర్ సెక్టార్ వన్‌లో..



రాజేంద్రనగర్‌లో..



మంచిరేవుల హనుమాన్ దేవాలయంలో..



భవానీ కాలనీలో రంగోలి పోటీల్లో పాల్గొన్న ప్రజలు



వినాయకనగర్‌లో...



యాదాద్రి కాలనీలో మహాయజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం

ఆల్‌కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడి రాజీనామా

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలోని ఆల్‌కాలనీస్ రెసిడెన్స్ అసోసియేషన్స్ ఫెడరేషన్ అధ్యక్ష పదవికి సీతారాం రాజీనామా చేశారు. ఆయన రాజీనామా పత్రాన్ని ప్రధాన కార్యదర్శికి పంపారు. ఆదివారం సాయంత్రం హుడా కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన అత్యవసర కార్యనిర్వాహక సమావేశంలో ఆయన రాజీనామాను సభ్యులు ఆమోదించినట్లు ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఐదుగురు ఉపాధ్యక్షుల్లో నుంచి ఒకరిని అధ్యక్షుడిగా ఎన్నుకునేందుకు ఈనెల 22న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మార్చి 2025తో కమిటీ కార్యవర్గం పూర్తవుతుందని, అప్పుడు పూర్తి స్థాయి ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

కోకాపేటలో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న యూత్ నాయకులు

మణికొండ: కోకాపేట ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పంజగుట్ట నిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. యువత సమాజ హితం కొరకు ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు. ఆసుపత్రులలో రక్తనిల్వలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా 82 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహాలు రోడ్డుపైనే వదిలేశారు



పీరంచెరువు ఫుట్‌పాత్‌పై వదిలేసిన గణేష్ విగ్రహాలు

బండ్లగూడ: గణేష్ విగ్రహాలను విక్రయం కోసం తెచ్చిన నిర్వాహకులు పండుగ ముగియడంతో ఫుట్‌పాత్‌పైనే వదిలిలేసి వెళ్లిపోయారు. దీంతో ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ గణనాథుడి విగ్రహాలు రోడ్డుపై పడి ఉన్నాయి. వివరాల్లోకి వెళితే.. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాళీమందిర్ నుంచి పీరం చెరువు కమాన్ వెళ్లే మార్గంలో ఫుట్‌పాత్‌పై మట్టితో తయారు చేసిన గణనాథుడి విగ్రహాలను వదిలేశారు. వర్షంలో తడుస్తూ మట్టి విగ్రహాలు పూర్తిగా కరిగిపోయి రోడ్డుపైకి వస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇందుకు బాధ్యులైన వ్యాపారులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గణనాథుల నిమజ్జనం ప్రారంభం



పత్తికుంట వద్ద నిమజ్జనోత్సవంలో పాల్గొన్న భక్తులు

రాజేంద్రనగర్: వినాయక ప్రతిమల నిమజ్జనం రాజేంద్రనగర్ సర్కిల్‌లో ప్రారంభమైంది. నివాసాలు, వ్యాపార సముదాయాలు, దుకాణాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను ఆదివారం భక్తులు భక్తి శ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. రాజేంద్రనగర్ పత్తికుంటకు పెద్ద ఎత్తున ఉదయం నుంచి రాత్రి వరకు గణేష్ ప్రతిమలను తీసుకొచ్చి నిమజ్జనం చేశారు. జీహెచ్‌ఎంసీ పత్తికుంట వద్ద ప్రత్యేక కొలను ఏర్పాటు చేసింది. ఈ కొలను వద్ద జీహెచ్‌ఎంసీ, జలమండలి, విద్యుత్, ఇరిగేషన్, లా అండ్ ఆర్డర్ పోలీసు, ట్రాఫిక్ పోలీసు తదితర విభాగాలకు చెందిన సిబ్బంది విధులు నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం గణేష్ ఉత్సవ సమితి సభ్యులు భక్తులకు ఇబ్బంది కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.



'కాంగ్రెస్ ప్రతిష్ట దిగజారుతోంది'



సీతారాంకు నియామక పత్రం అందజేస్తున్న మాజీ మంత్రి సబితారెడ్డి

మణికొండ: అమలుకు సాధ్య కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలనతో ప్రభుత్వం, రాష్ట్ర ప్రతిష్ట దిగజారుతోందని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేది, బీఆర్‌ఎస్ ఒక్కటేనని ప్రజలు గుర్తించారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం అలకాపూర్ టౌన్‌షిప్‌లోని సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని హైదరాబాద్‌తో పాటు ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేసి దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వం, కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులకు దక్కిందన్నారు. అలాంటి రాష్ట్రాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో నాశనం చేస్తుందన్నారు. హైదరాబాద్ నగరానికి ప్రపంచ వ్యాప్తంగా బ్రాండ్ ఇమేజీని సృష్టించి అనేక రంగాల్లో పెట్టుబడులు, సంస్థలను రాబట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించామన్నారు. ప్రైవేటు రంగంలో 25 లక్షల ఉద్యోగాల కల్పన జరిగిందన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని, ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటే ప్రస్తుత ప్రభుత్వం వారిని ఎలా మోసం చేయాలని ఆలోచిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సాగునీరు, తాగునీరు, మూసీ సుందరీకరణ, ఎస్టీపీల ఏర్పాటు, లింక్‌రోడ్లు, ఫ్లైఓవర్‌లు, అండర్‌పాస్‌లను నిర్మాణం చేసి భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి చేశామన్నారు.

◆ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలం కావటంతో ప్రజలు వారికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్‌ఎస్ పార్టీదే గెలుపన్నారు.

బీఆర్‌ఎస్ అధ్యక్షుడిగా సీతారాం..

మణికొండ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడిగా దూళిపాల సీతారాంను నియమించారు. నియామక పత్రాన్ని మాజీ మంత్రి సబితారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. తన ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌ను పూర్తి స్థాయిలో పటిష్టం చేసి పూర్వవైభవం తెస్తామన్నారు. కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ధన్‌రాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, బండ్లగూడ కార్పొరేషన్ అధ్యక్షుడు నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్‌రెడ్డి, నాయకులు లతాగౌడ్, కౌన్సిలర్ వసంతరావు, జి.నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, లక్ష్మన్‌రావు, ఆరీఫ్, విజయలక్ష్మి, రాజేంద్రప్రసాద్‌లతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన కార్యకర్తలు

ప్రజలు వెన్నుపోటును సహించరు..

అమలుకు నోచుకోని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడుస్తుందని, అదే తరహాలో ఓటు వేసి బీఆర్‌ఎస్‌లో గెలిపించిన స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు వెన్నుపోటు పొడిచి పార్టీ మారారని, వారికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీఆర్‌ఎస్ జాతీయ అధికార ప్రతినిధి కార్తీక్‌రెడ్డి అన్నారు. టీడీపీ ఉనికిని కోల్పోవటంతో అప్పట్లో టీఆర్‌ఎస్‌లో చేరితే ప్రజలు సమ్మతించి మరో రెండు సార్లు ప్రకాష్‌గౌడ్‌కు ప్రజలు పట్టం కట్టారన్నారు. ఒక్కసారి అధికారం చేజారగానే పార్టీ మారటాన్ని ప్రజలు జీర్ణించుకోవడం లేదన్నారు. 30 ఏళ్లు తన తండ్రి ఇంద్రారెడ్డి, తల్లి సబితారెడ్డి ప్రాతినిధ్యం వహించిన ఉమ్మడి చేవెళ్ల నియోజకవర్గమే రాజేంద్రనగర్ అన్నారు. అర్ధరాత్రి పిలిచినా పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి తన మార్కు అభివృద్ధిగా ఒకటి చూపాలన్నారు. ఖర్మకాలి ఉప ఎన్నిక వస్తే తమ సత్తా ఏమిటో రుచి చూపిస్తామన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని స్థానాలను గెలిచి తీరుతామన్నారు.

అలరించిన చిత్ర ప్రదర్శన

బండ్లగూడ: వినాయక చవితి సందర్భంగా బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్‌పూర్‌లోని గిరిధారి హోమ్స్ మురారి గృహ సముదాయంలో వినాయకుడికి వినూత్నంగా చిత్ర ప్రదర్శన ద్వారా స్వాగతం పలికారు. మురారిలోని చిన్నారులు వేసిన గణేషుడి చిత్రాలు వందకు పైగానే ఈ ప్రదర్శనలో ఉంచారు. సాధారణంగా వినాయక చవితికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారని గణేషుని చిత్రాల కొలువు ఏర్పాటు చేయడం అభినందనీయమని విశ్రాంత ఇంజినీర్, చిత్రకారులు అక్కిరాజు శ్రీహరి అన్నారు. పిల్లలు ఎంతో ఉత్సాహంతో గణేషుని రూపాలను చిత్రించారని, వారిలో దాగి ఉన్న కళను వెలికితీయడంలో ఇలాంటి ప్రదర్శనలు చాలా ఉపయోగపడతాయన్నారు. గత ఏడాది వినాయక చవితితో ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడం మొదలు పెట్టామని, దసరా, సంక్రాంతి, శ్రీరామనవమికి కూడా చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మురారి కమ్యూనిటీ నిర్వాహకులు శరత్, దినకర్, శ్రీనాథ్, నరసింహం, ఉషశ్రీ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.





గిరిధారి హోమ్స్ మురారి గృహ సముదాయంలో ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకిస్తున్న అక్కిరాజు శ్రీహరి

రాజేంద్రనగర్‌లో భారీ వర్షం

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆదివారం భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. జీహెచ్‌ఎంసీ, జలమండలి, ట్రాఫిక్ పోలీసులు స్పందించి వరదనీరు వెళ్లేలా తగిన చర్యలు చేపట్టారు. ప్రధానంగా ఆరాంఘర్ చౌరస్తా, దుర్గానగర్ చౌరస్తా, బెస్ట్ ప్రైస్, ఉప్పర్‌పల్లి, రాజేంద్రనగర్ ప్రధాన రహదారి, చింతల్‌మెట్ రోడ్డు, గగన్‌పహాడ్, శివరాంపల్లి, నేషనల్ పోలీసు అకాడమీ రోడ్డుపై వరదనీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏకధాటిగా 45 నిమిషాల పాటు కురిసిన వర్షానికి రహదారులు చెరువులను తలపించాయి.



రోడ్డుపై నిలిచిపోయిన వర్షపు నీరు



సహాయక చర్యలు చేపడుతున్న జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్, జలమండలి అధికారులు

యువతి అదృశ్యం



ప్రియాంక (ఫైల్)

రాజేంద్రనగర్: ఇంట్లో కుటుంబ సభ్యులకు చెప్పకుండా బయటికి వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతానికి చెందిన నిఖిల్ మని, ప్రియాంక మని (22) దంపతులు నివాసం ఉంటున్నారు. వీరు గత మే నెలలో ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటినుంచి వారి ఇంట్లో జరుగుతున్నాయి. ఈ నెల 5న సాయంత్రం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లిన ప్రియాంక తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఆమె కోసం గాలించగా ఫలితం కనిపించలేదు. ఆమె భర్త నిఖిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బైక్ చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు

గోల్కొండ: జల్సాల కోసం బైక్‌ల చోరీకి పాల్పడుతున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. గంధంగూడ సన్‌సిటీకి చెందిన ఎం.విఠలయ్య గత నెల 17న తన యాక్టివను రాందేవ్‌గూడ రోడ్డులోని గోల్కొండ ఆర్టిలరీ సెంటర్ పార్కింగ్ ఏరియాలో పార్కు చేశారు. మరునాడు ఉదయం వచ్చి చూసేసరికి యాక్టివా కనిపించలేదు. 18న విఠలయ్య గోల్కొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆదివారం అనుమానాస్పదంగా బైక్‌పై తిరుగుతున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకోని విచారించారు. ఇద్దరు యువకులలో ఒకరు మల్లేపల్లికి చెందిన వారు కాగా రెండో యువకుడు టోలిచౌకీ కులీకుతుబ్‌షాహీనగర్‌కు చెందిన వాడిగా గుర్తించారు. ఇద్దరు కూడా విద్యార్థులే అని మైనర్లలని తెలిందింది. వారి వద్ద నుంచి రెండు యాక్టివ వాహనాలు, ఒక కేడీఎం క్యాక్, ఒక పల్సర్, ఒక అవెంజర్ వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని జువైనల్ జస్టిస్ బోర్డు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు.